క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

టెక్కలి: ప్రశాంత ఎన్నికలే లక్ష్యమని టెక్కలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ అన్నారు. టెక్కలి మండలం బూరగాం గ్రామంలో శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ప్రశాంతయుతమైన ఎన్నికలపై అవగాహన కల్పించారు. ట్రైనీ డీఎస్పీ రాజా, సీఐ నీలయ్యతో పాటు ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.

నీటిని పొదుపుగా వాడాలి

నరసన్నపేట: నీటి వృథాను అరికట్టి పొదుపుగా వాడాలని ఐఈసీ అమ్మాజీరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మడపాం గ్రామంలో నీటి వినియోగంపై ఉపాధి వేతనదారులకు శనివారం అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని నీటి వినియోగంలో పొదుపుపాటించాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు.

ప్రశాంతంగా పాలిసెట్



టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో పరీక్షను పర్యవేక్షిస్తున్న విలియమ్స్

టెక్కలి: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలతో పాటు మొత్తం 16 కేంద్రాలను కేటాయించారు. పాలిసెట్ కోఆర్డినేటర్ ఎస్.గోపి పలు కేంద్రాలను సందర్శించారు. అలాగే టెక్కలి ఉప విద్యా శాఖాధికారి పి.విలియమ్స్ పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. టెక్కలి పరీక్షా కేంద్రానికి ఆర్.శ్రీనివాస్, పి.లోకేష్ అబ్జర్వర్లుగా వ్యవహరించారు. 4,816 మందికి 4,362 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఒడిశా మార్గంలో వాహనాల తనిఖీ

టెక్కలి రూరల్: ఎన్నికల నేపథ్యంలో ఒడిశా నుంచి టెక్కలి పట్టణంలోకి వచ్చే ప్రధాన మార్గాల్లో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా పర్లాకిమిడి నుంచి టెక్కలి వైపు వచ్చే మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. టెక్కలి-మెళియాపుట్టి రోడ్డులో ఏఎస్సై బి.నాగభూషణరావు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఒడిశా నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేశారు.

ఆలయ నిర్మాణానికి వితరణ

కోటబొమ్మాళి: స్థానిక హుద్‌హుద్ కాలనీ వద్ద కొత్తగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి కొత్తపేటకు చెందిన బోర్‌వెల్ యజమాని లోకేష్ రూ. 5 వేలు వితరణ చేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యుడు దాసరి నాగరాజుకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు ఉన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు 182 మంది హాజరు

టెక్కలి: మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్సియల్ పాఠశాలలో ఐదో తరగతిలో చేరేందుకు శనివారం ప్రవేశ పరీక్షను నిర్వహించారు. టెక్కలి ఎంజేపీ ఏపీ ఆర్ఎస్ బాలికల పాఠశాల కేంద్రంగా జరిగిన పరీక్షకు 206 మందికి 182 మంది విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.దామోదరరావు చీఫ్‌గా వ్యవహరించారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

టెక్కలి రూరల్: స్థానిక వైఎస్సార్ జంక్షన్ పట్టు మహాదేవి కోనేరు గట్టుపై నూతనంగా ప్రతిష్ఠించిన అలివేలుమంగ, గోదాదేవి సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. టెక్కలితోపాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు వరాహ నర్సింహాచారి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.


ఈ నెల 29 నుంచి డిగ్రీ 2, 4 సెమిస్టర్ పరీక్షలు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ 2, 4 సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నిర్వహించనున్నట్లు ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ చెప్పారు. వర్సిటీలో శనివారం వివరాలు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రెండో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి మే 16 వరకు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు. రెగ్యులర్‌గా 9129, సప్లిమెంటరీలో 8320 మంది హాజరు కానున్నారు. 4వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలు నుంచి సాయంత్రం ఐదు గంటలు వరకు పరీక్షలు ఉంటాయి. రెగ్యులర్ విద్యార్థులు 7100 మంది, సప్లిమెంటరీ విద్యార్థులు 8151 మంది హాజరు కానున్నారు. 62 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 12, 13, 14 తేదీల్లో సెలవులు ఉంటాయని పేర్కొన్నారు.

రైతులకు ల్యాబ్‌దాయకం!



సోంపేటలోని అగ్రి ల్యాబ్



శ్రీకాకుళం (పీఎస్ కాలనీ):

ప్రజలకు అన్నం పెట్టే రైతన్నలకు అన్ని విధాలా అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. అందులో భాగంగా వైఎస్సార్ సమగ్ర వ్యవసాయ పరీక్షా ప్రయోగశాలలు (అగ్రిల్యాబ్‌లు) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎరువులు, పురుగు మందులు నాణ్యతను తెలుసుకునేందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున అందుబాటులోకి తీసుకొచ్చారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నేరుగా ల్యాబ్‌లకు తీసుకెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించారు. జిల్లాలో ఏడు నియోజకవర్గ స్థాయి ల్యాబ్‌లకు రూ. 5.92 కోట్లు, కేంద్రసెంట్రల్ ల్యాబ్‌కు రూ.5.68 కోట్లు కేటాయించి నిర్మాణాలు సైతం పూర్తిచేసి ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి ల్యాబ్‌లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను పరీక్షిస్తారు. నియోజకవర్గ స్థాయి ల్యాబ్‌ల ద్వారా భూసార పరీక్షలు, విత్తనాలు, ఎరువుల్లో నాణ్యత తెలుసుకుంటారు.



ఇవీ ప్రయోజనాలు..

- పంట కాలానికి ముందే భూసార పరీక్షలు చేయించుకుని ఏ మేరకు ఎరువులు వాడాలో తెలుసుకోవచ్చు. దీని వల్ల ఎకరాకు రూ.2 వేలు నుంచి 3వేలు వరకు ఆదా అవుతుంది.
- తక్కువ ఖర్చు అధిక దిగుబడులకు భూసార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటుకు దోహదపడతాయి.
- సూక్ష్మపోషకాలు, ధాతుమూలాలు వంటి వాటి నిష్పత్తులను పరీక్షించి ఎరువుల వాడవచ్చు.

నాణ్యత గుర్తించాకే..



విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత ప్రమాణాలు తెలుసుకునేందుకు అగ్రిల్యాబ్‌లు ఉపయోగపడుతున్నాయి. గతంలో ఏ విత్తనాలు దొరికితే వాటిని వేసి నష్టపోయేవాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. నాణ్యమైన విత్తనాలు గుర్తించాకే సాగు చేస్తున్నాం.

– గేదెల నాగేశ్వరరావు, రైతు, పాలవలస, పోలాకి మండలం

జిల్లాలో ఇదీ పరిస్థితి..

ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కో ల్యాబ్ ఏర్పాటుకు 600 చదరపు గజాలు స్థలం కేటాయించారు. జిల్లా కేంద్ర ల్యాబ్‌ను మాత్రం సుమారు రూ.1.10 ఎకరాల స్థలంలో నిర్మించారు. దీనిని గార మండలం అంపోలు వద్ద ఏర్పాటు చేశారు. పలాస, నరసన్నపేట, ఆమదాలవలసలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో, పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరులో వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయం వద్ద, ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలోని కొండములగాం పంచాయతీలో, టెక్కలి నియోజకవర్గ కేంద్రం, ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేటలోనూ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు.

పరీక్షలు ఇలా..



ల్యాబ్‌లో విత్తనాలను పరీక్షిస్తూ..

- ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు నమూనా నాణ్యతను రెండు దశల్లో పరీక్షిస్తారు. మార్కెట్‌లోకి విడుదల కాకముందే కంపెనీలు సరఫరా చేసే ఉత్పత్తులను, డీలర్లు అమ్మకం, స్టాక్ పాయింట్లు వద్ద నుంచి నమూనాలు సేకరిస్తారు. వీటిని జిల్లా స్థాయి ల్యాబ్‌లలో పరీక్షించి ప్రమాణాలకు అనుకూలంగా లేనట్లయితే తిరిగి వెనక్కి పంపిస్తారు.
- మార్కెట్‌లోకి వచ్చాక సరుకుల్లో 5శాతం నమూనాలు మళ్లీ పరీక్షిస్తారు. ప్రమాణాలకు లోబడి లేకపోతే సదరు కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
- రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలను నేరుగా ల్యాబ్‌కు తీసుకెళ్లి పరీక్షించుకోవచ్చు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే మండల వ్యవసాయ అధికారి చట్టపరంగా నమూనాలు సేకరించి జిల్లాస్థాయి ల్యాబ్‌కి పంపిస్తారు. .
- ఏకీకృత డిజిటల్ వ్యవస్థలో కంపెనీల ఉత్పత్తులు బ్యాచ్, లాట్‌ల వివరాలు పొందుపరిచి ఆ సమాచారాన్ని సేకరణ బృందానికి అందజేస్తారు. ఈ వ్యవస్థ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, నమూనా సేకరణ బృందాలు, వ్యవసాయాధికారులు, ల్యాబ్ విశ్లేషకులు, ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలు, రైతులు అందరినీ కలుపుతుంది. దీని వల్ల ఏదైనా నమూనా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారు.

చెప్పారంటే... చేస్తారంతే

చంద్రబాబుది మాయ మేనిఫెస్టో



చంద్రబాబుది మాయ మేనిఫెస్టో. సీఎం వైఎస్ జగన్‌ది ఆచరణ సాధ్యమైన మేనిఫెస్టో. గత సారి ఇదే మాదిరిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో పాటు ప్రజలకు ఇవ్వని హామీలు సైతం అమలు చేశారు. ప్రజలకు అవసరమైన ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోను రూపకల్పన చేశారు.

– దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి, టెక్కలి.

మేనిఫెస్టో వైఎస్సార్‌సీపీకి భగవద్గీతతో సమానం



మేనిఫెస్టో అనేది వైఎస్సార్ సీపీకి ఒక భగవద్గీతతో సమానం. 2019లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశాం. అలాగే శనివారం ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టో కూడా పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతుంది. టీడీపీ మేనిఫెస్టోను ఒక చిత్తు కాగితంలాగానే చూస్తుంది. 2014లో ఎన్నో హామీలు ఇచ్చి వారు మర్చిపోయారు. వైఎస్సార్‌సీపీ మాత్రం మాట ఇస్తే కట్టుబడి ఉంటుంది.

– ధర్మాన కృష్ణదాస్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు

రైతులకు మేలు చేసే ప్రభుత్వం



రైతులకు ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేసింది. రైతు భరోసా రూ.16 వేలకు పెంచుతామని ప్రకటించడం సంతోషం. ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ, ఉచిత పంటల బీమా పథకాలను యథావిధిగా కొనసాగిస్తామని చెప్పడం బాగుంది. జగనన్న సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేయగలరు.

– పాగోటి గోవిందరావు, రైతు, బసివలస, నరసన్నపేట

మహిళలకు సువర్ణ అవకాశం



డ్వాక్రా సంఘాలకు రూ.3 లక్షల వరకు రుణంపై సున్నా వడ్డీ ప్రకటించడం సువర్ణ అవకాశం. గత మేనిఫెస్టోలో చెప్పినవన్నీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారు. ఈ మేనిఫెస్టో కూడా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుంది.

– కొండాల ఢిల్లమ్మ, పెద్దలంబ, సారవకోట మండలం

అభాగ్యులకు అండ



మాలాంటి అభాగ్యులకు సీఎం జగన్‌బాబు పింఛను మొత్తం పెంచడం ఎంతో అండ. పేదల సంక్షేమానికి ఎన్నో చేస్తున్న జగన్ బాబు మరిన్ని కాలాలు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నాను.

– పొట్నూరు ఇందుమతి, పింఛన్ లబ్ధిదారు, తిలారు ఆర్ఎస్, జలుమూరు మండలం

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కోటబొమ్మాళి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు పని చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు అన్నారు. కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లతో ఎన్నికల మేనిఫెస్టోపై అవగాహనా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రకటించిన మేనిఫెస్టోపై గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం చేసిన మంచిపనులను ప్రజలకు తెలియజేయాలన్నారు. కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, మండల విప్ బొడ్డు అప్పన్న, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, నాయకులు దుక్క రామక్రిష్ణ, సర్పంచ్‌లు సుంకరి జనార్దన, ఎస్.వి.రమణమూర్తి, బమ్మిడి గణపతి, కోతి చిన్నారావు, ఎంపీటీసీ సభ్యుడు పూజారి సత్యం ఉన్నారు.

ప్రజలకు నమ్మకమైన మేనిఫెస్టో

- శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తిలక్

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు నమ్మకమైనదని శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. నందిగాంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో శనివారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చిన జగన్‌పై చెబితే చేస్తాడనే అపారమైన నమ్మకం ప్రజలకు ఉందన్నారు. మేనిఫెస్టో కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు టీవీలకు అతుక్కోవడం గతంలో ఎప్పుడైనా చూశామా అన్నారు. గతంలో మేనిఫెస్టోకు ప్రాధాన్యత ఉండేది కాదని.. కానీ జగన్ ఇచ్చిన తర్వాత దానికి దేశ వ్యాప్తంగా ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. రాజకీయ పార్టీలు హామీలుఇస్తే వాటిని నెరవేర్చకపోతే ప్రజలు తిరగబడతారనే భయం మిగతా పార్టీలకు పట్టుకుందని అన్నారు. హామీలు ఇస్తే వాటిని అమలు చేసే పార్టీగా వైఎస్సార్‌సీపీని ప్రజలు గుర్తించారని చెప్పారు. బూటకపు హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేసే రకం కాదని ప్రజలు తెలుసునన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా, రాష్ట్ర బడ్జెట్‌కు వీలుగా సాధ్యమైన హామీలతో జగన్ రూపొందించిన మేనిఫెస్టో దేశ వ్యాప్తంగా మిగతా రాజకీయ పార్టీలకు రోల్‌మోడల్ అని వ్యాఖ్యానించారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని.. అయితే మరోసారి సిక్స్ గ్యారంటీల పేరుతో బూటకపు హామీలు ఇస్తున్నారని.. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. జగన్ ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ యదార్థస్థితిని ప్రజలకు కళ్లకు కట్టినట్లు అంకెలతో సహా చెప్పి, దానికి అనుగణంగా మేనిఫెస్టోను రూపొందించడం మేధావి వర్గాల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. పింఛన్, అమ్మఒడి, రైతు భరోసా మొత్తాన్ని పెంచడంపై జనాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని గుర్తుచేశారు. పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు.



మాట్లాడుతున్న పేరాడ తిలక్

పేదల తలరాత మార్చిన సీఎం జగన్



జలుమూరు: యలమంచిలిలో ప్రచారం చేస్తున్న కృష్ణదాస్ తదితరులు

- ఎన్నికల ప్రచారంలో ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: వివిధ సంక్షేమ పథకాల అమలు ద్వారా పేదల తలరాత మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. విద్య, వ్యవసాయం, వైద్యానికి ఎన్నికల మేన్‌ఫెస్టోలో అధిక ప్రాధాన్యం ఇచ్చిన జగన్‌ను మరోసారి సీఎంను చేసేందుకు మనమంతా మద్దతు ఇవ్వాలని కోరారు. యలమంచిలి, అక్కురాడ, కామినాయుడుపేట, అక్కురాడ కాలనీ తదితర గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో స్వర్ణ యుగంలా పాలన సాగిందని వివరించారు. ప్రధానంగా మహిళల పేరిట అన్ని పథకాలు అందించి సీఎం జగన్ మహిళా పక్షపాతి అయ్యారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం వీస్తోందన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ధర్మాన రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల సలహాదారు పైడి విఠలరావు, సర్పంచ్‌లు మెండ రవికుమార్, చల్లా రామ్మూర్తి నాయుడు, ప్రధాన కార్యదర్శి జీవీ రమణి, నాయుకులు చెంచల జోగారావు, మెండ అప్పారావు, బోర బాలకృష్ణ, బైరి రామారావు, చెంచల ఆదినారాయణ, తర్ర కామేశ్వరరావు, చిన్నప్పన్న, బోర బాల కృష్ణ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు దామ మన్మథరావు, సచివాలయ ఇన్‌చార్జి ధర్మాన జగన్, బుక్కా లక్ష్మణరావు, పి.విజయ్, కోన దామోదరరావు, కె.హరిప్రసాద్, బోర సుందరరావు, బగ్గు గౌతమ్, మెండ కృష్ణ ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించండి: దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. భావనపాడు, మర్రిపాడు, నౌపడ, యామలపేట పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మేనిఫెస్టోను పవిత్ర గంథంగా భావించి నవరత్నాల పథకాలతో ప్రజలందరకు సంక్షేమ ఫలాల అందించి ప్రజల మన్నలను పొందిన జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకులు కాయల వెంకటరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, కోత సతీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.రవికుమార్ రెడ్డి, ఎస్.రామిరెడ్డి, పి.రాజశేఖర్, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకష్ణ, బి.మోహనరెడ్డి, బి.రాజ్యలక్ష్మి, అంగూరు మధుసూదనరావు, పాల మహేష్‌రెడ్డి, జె.బాబూరావు, ఎం.నాగభూషణరావు, పి.శ్రీనివాసరెడ్డి, ఆర్.రాంరెడ్డి, సవరయ్య, ఎస్.వెంకటేష్, ఎల్.రాములు, బి.సుధాకర్, ఎన్ని మన్మథరావు, జె.దశరథరెడ్డి, అంగ అప్పారావు, శ్రీరంగం వీరాస్వామి పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: భావనపాడులో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

దాసన్న కోడళ్లు ముమ్మర ప్రచారం

నరసన్నపేట: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసని ధర్మాన కృష్ణదాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అతని కోడళ్లు శ్రావణి, గ్రీష్మలు కోరారు. మేజరు పంచాయతీ నరసన్నపేట పరిధిలోని హడ్కోకాలనీ, ఇందిరా నగర్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. వీరి చేపట్టిన ప్రచారానికి హడ్కో కాలనీ వాసుల నుంచి మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో పొందర కూరాకుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రాజాపు హైమావతి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, హడ్కో కాలనీకి చెందిన నాయకులు దండి జయప్రకాశ్, సైలజలతో పాటు టార్గెట్-24 టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: హడ్కో కాలనీలో ప్రచారం చేస్తున్న కృష్ణదాస్ కోడళ్లు శ్రావణి, గ్రీష్మలు

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



సారవకోట: ప్రచారంలో భాగంగా కరపత్రాలు అందజేస్తున్న కృష్ణదాస్

సారవకోట: సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని నరసన్నపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోరారు. తొగిరి, కిన్నెరవాడ, చీడిపూడి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువయ్యావన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు ధర్మాన రామలింగంనాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, సర్పంచ్ బాడాన కృష్ణారావు, బాబూరావు, చల్లా తాతయ్య, మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు, పార్టీ నాయకులు పంచిరెడ్డి సూర్యనారాయణ, జగన్, కత్తిరి అప్పలనాయుడు, వెలమల సింహాచలం, నిక్కు రాజశేఖర్, నిక్కు కృష్ణారావు, మెండ రామకృష్ణ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

నందిగాం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ల గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పేరాడ తిలక్ భార్య, జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి కోరారు. రథజనబొడ్డపాడు, సవర నీలాపురం, బెల్లుకొల, బైరిబొడ్డపాడు, పద్మాపురం, మర్లపాడు, కవిటి అగ్రహారం, ఉప్పలపుట్టి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. పేదలకు మేలు చేసే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే అందరికీ అందుబాటులో ఉండే తిలక్, శ్రీనివాస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జల్యాడ జయరాం, నాయకులు చిన్ని జోగారావు, దట్టి తనూజ, దట్టి శాంతారావు, రేగల కూర్మారావు, బార్నాన బాలకృష్ణ, సైలాడ లావన్న, బొడ్డపాటి తిరుపతిరావు, పోలాకి మోహనరావు, కణితి నారాయణమూర్తి, తమిరె రాజా, తమిరె దేవేంద్ర, క్రిష్ణారావు, బోరుభద్ర సోమేశ్వరరావు, బర్నాన బాబూరావు, తమిరె బలరాం, రామ్మూర్తి, నాగరాజు, జోగారావు, ధనుంజయ, చిన్నబాబు, కణితి గిరి తదితరులు పాల్గొన్నారు.



నందిగాం: రథజనబొడ్డపాడులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు



నందిగాం: కవిటిఅగ్రహారంలో ఉపాధి వేతనదారులతో జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి తదితరులు

క్లుప్తంగా

పిడుగుపాటు బాధితులకు పరామర్శ



పిడుగుపాటు బాధితులను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కంచిలి: మండలంలోని బొగాబెణి గ్రామంలో శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు సంబంధించి ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శనివారం పరామర్శించారు. గ్రామంలో ఒక కొబ్బరి తోట మీద పిడుగుపడడం, ఆ సమీపంలో ఉన్నటువంటి కాకినాడ సరస్వతీ, రౌతు లవంగరావులకు చెందిన ఇళ్లు దెబ్బతినడంతో పాటు ఇంట్లో ఎలక్ట్రికల్ సామగ్రి పాడైపోయాయి. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ గణప సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు కుణితి హేమంత్, గుమ్మడి చంద్రయ్య, పురిళ్ల రాజేంద్ర, గణప రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో సీదిరి శ్రీదేవి



ప్రచారం నిర్వహిస్తున్న సీదిరి శ్రీదేవి

కాశీబుగ్గ: మందస మండలం సరియాపల్లి పంచాయతీ పరిధిలో పలాస వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మందస మండలం, మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నేడు మున్సిపాలిటీలో ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎన్నికల ప్రచార కార్యక్రమం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఆదివారం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదలైంది. ఉదయం 8 గంటలకు 19వ వార్డు, 9 గంటలకు 18వ వార్డు, సాయంత్రం 5 గంటలకు 17వ వార్డు, 7 గంటలకు 20వ వార్డుల్లో ప్రచారం నిర్వహించనున్నామన్నారు. ప్రచార కార్యక్రమాన్ని మున్సిపాలిటీ, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని బాబా ప్రైస్ వీధికి చెందిన తపస్ నాయక్‌కు సోషల్ రెస్పాన్స్‌బులిటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శనివారం ఆర్థిక సాయం చేశారు. కొద్దిరోజుల క్రితం ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న తపస్‌నాయక్ రోడ్డు ప్రమాదంలో వెన్నెముకకు గాయమై మంచానికి పరిమితమయ్యారు. ఇంటి ఆర్థిక పరిస్థితి గాడి తప్పింది. దీంతో వైద్య ఖర్చుల నిమిత్తం పట్టణానికి చెందిన సోషల్ రెస్పాన్స్ బులిటి సంస్థవారు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాజు, రాజ్‌కుమార్, నరేంద్ర, కాశీ, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో దుకాణ సముదాయం వెనుక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం కలకలం రేపింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా కాశీబుగ్గ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతికి గల కారణం తెలుస్తుందని, వివరాలు తెలిసిన వారు కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

వాటర్ ట్యాంకర్‌ను ఢీకొని లారీ డ్రైవర్ మృతి

కంచిలి: మండలంలోని బూరగాం వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు పట్టణానికి చెందిన లారీ డ్రైవర్ దానేకుల రమేష్(45) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బూరగాం పుణ్యస్త్రీ గెడ్డ సమీపంలో జాతీయ రహదారి డివైడర్‌పై మొక్కలకు హైవే మెయింటెనెన్స్ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోస్తుండగా.. పలాస నుంచి ఇచ్ఛాపురం వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ క్యాబిన్‌లో చిక్కుకుని తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడ్ని బయటకు తీసి సోంపేట సీహెచ్‌సీలో వైద్యం చేస్తుండగా మృతిచెందాడు. ఎస్‌ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లయన్స్ అధ్యక్షుడిగా ఎండుదొర

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా హనుమంతు ఎండుదొరను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలాస లయన్స్ హాల్‌లో శనివారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో లయనిస్టిక్ 2024–25 సంవత్సరానికిగానూ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ప్రభుత్వ అధ్యాపకులు హనుమంతు ఎండుదొరకు అధ్యక్షుడిగా బాధ్యతులు అప్పగించారు. కార్యదర్శిగా తమ్మినాన మాధవరావు, కోశాధికారిగా నెమలిపురి అప్పారావులను సైతం ఎన్నుకున్నారు.

రైతులకు ల్యాబ్‌దాయకం!



అభివృద్ధి పథం సంక్షేమ రథం

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):

ప్రజలకు అన్నం పెట్టే రైతన్నలకు అన్ని విధాలా అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. అందులో భాగంగా వైఎస్సార్ సమగ్ర వ్యవసాయ పరీక్షా ప్రయోగశాలలు (అగ్రిల్యాబ్‌లు) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎరువులు, పురుగుమందులు నాణ్యతను తెలుసుకునేందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున అందుబాటులోకి తీసుకొచ్చారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను నేరుగా ల్యాబ్‌లకు తీసుకెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించారు. జిల్లాలో ఏడు నియోజకవర్గ స్థాయి ల్యాబ్‌లకు రూ.5.92 కోట్లు, కేంద్రసెంట్రల్ ల్యాబ్‌కు రూ.5.68 కోట్లు కేటాయించి నిర్మాణాలు సైతం పూర్తి చేసి ప్రారంభించారు. ఈ జిల్లాస్థాయి ల్యాబ్‌లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను పరీక్షిస్తారు. నియోజకవర్గ స్థాయి ల్యాబ్‌ల ద్వారా భూసార పరీక్షలు, విత్తనాలు, ఎరువుల్లో నాణ్యత తెలుసుకుంటారు.

ఇవీ ప్రయోజనాలు..

- పంట కాలానికి ముందే భూసార పరీక్షలు చేయించుకుని ఏ మేరకు ఎరువులు వాడాలో తెలుసుకోవచ్చు. దీని వల్ల ఎకరాకు రూ.2 వేలు నుంచి 8వేలు వరకు ఆదా అవుతుంది.
- తక్కువ ఖర్చు అధిక దిగుబడులకు భూసార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటుకు దోహదపడతాయి.
- సూక్ష్మపోషకాలు, ధాతుమూలాలు వంటి వాటి నిష్పత్తులను పరీక్షించి ఎరువుల వాడవచ్చు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కో ల్యాబ్ ఏర్పాటుకు 600 చదరపు గజాలు స్థలం కేటాయించారు. జిల్లా కేంద్ర ల్యాబ్‌ను మాత్రం సుమారు రూ.1.10 ఎకరాల స్థలంలో నిర్మించారు. దీనిని గార మండలం అంపోలు వద్ద ఏర్పాటు చేశారు. పలాస, నరసన్నపేట, ఆమదాలవలసలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో, పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరులో వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయం వద్ద, ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలోని కొండములగాం పంచాయతీలో, టెక్కలి నియోజకవర్గ కేంద్రం, ఇచ్ఛాపురం నియోజకవర్గం సోంపేటలోనూ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు.

నాణ్యత గుర్తించాకే..



విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత ప్రమాణాలు తెలుసుకునేందుకు అగ్రిల్యాబ్‌లు ఉపయోగపడుతున్నాయి. గతంలో ఏ విత్తనాలు దొరికితే వాటిని వేసి నష్టపోయేవాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. నాణ్యమైన విత్తనాలు గుర్తించాకే సాగు చేస్తున్నాం.

– గేదెల నాగేశ్వరరావు, రైతు, పాలవలస, పోలాకి మండలం

పరీక్షలు ఇలా..




ల్యాబ్‌లో విత్తనాలను పరీక్షిస్తూ..

- ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు నమూనా నాణ్యతను రెండు దశల్లో పరీక్షిస్తారు. మార్కెట్‌లోకి విడుదల కాకముందే కంపెనీలు సరఫరా చేసే ఉత్పత్తులను, డీలర్లు అమ్మకం, స్టాక్ పాయింట్లు వద్ద నుంచి నమూనాలు సేకరిస్తారు. వీటిని జిల్లా స్థాయి ల్యాబ్‌లలో పరీక్షించి ప్రమాణాలకు అనుకూలంగా లేనట్లయితే తిరిగి వెనక్కి పంపిస్తారు.
- మార్కెట్‌లోకి వచ్చాక సరుకుల్లో 5శాతం నమూనాలు మళ్లీ పరీక్షిస్తారు. ప్రమాణాలకు లోబడి లేకపోతే సదరు కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
- రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలను నేరుగా ల్యాబ్‌కు తీసుకెళ్లి పరీక్షించుకోవచ్చు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే మండల వ్యవసాయ అదికారి చట్టపరంగా నమూనాలు సేకరించి జిల్లాస్థాయి ల్యాబ్‌కి పంపిస్తారు. .
- ఏకీకృత డిజిటల్ వ్యవస్థలో కంపెనీల ఉత్పత్తులు బ్యాచ్, లాట్‌ల వివరాలు పొందుపరిచి ఆ సమాచారాన్ని సేకరణ బృందానికి అందజేస్తారు. ఈ వ్యవస్థ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, నమూనా సేకరణ బృందాలు, వ్యవసాయాధికారులు, ల్యాబ్ విశ్లేషకులు, ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలు, రైతులు అందరినీ కలుపు తుంది. దీని వల్ల ఏదైనా నమూనా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారు.

చెప్పారంటే... చేస్తారంతే

పేదల సంక్షేమానికి పెద్దపీట



వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టోలో మరోసారి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని అమలు చేసే హామీలు 2024 ఎన్నికల్లో ఇవ్వడం జరిగింది. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తెలుగుదేశం అబద్ధపు హామీలు ప్రజలు నమ్మి మోసపోకూడదు.

– డాక్టర్ నిమ్మన దాస్, ఎంపీపీ, సోంపేట

పింఛన్ ప్రకటన హర్షణీయం



మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే రెండు విడతల్లో పింఛన్ రూ.3,500లకు పెంచుతానని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయం. ప్రస్తుతం ఇంటి వద్దకే పింఛన్ వస్తుండడంతో మాలాంటి వారికి ఇబ్బందులు తప్పాయి. పేదల మేలుకోరే జగన్ మరోసారి గెలవాల్సిన అవసరం ఉంది. మరోసారి ఆయనకే మా ఓటు. మళ్లీ ఆయనే అధికారంలోకి వస్తాడు.

– జిద్దే కూర్మమ్మ, మామిడిపల్లి, పలాస మండలం

వాహన మిత్ర కొనసాగింపుతో మేలు



వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి వస్తే వాహన మిత్ర పథకాన్ని కొనసాగిస్తామని నిర్ణయం తీసుకోవడంతో మాలాంటి వారికి మేలు జరుగుతుంది. అంతేకాకుండా ఈ పథకం సొంత టిప్పర్ లేదా లారీ నడిపేవారికి కూడా వర్తింపజేయడం సంతోషం. ఆటో, మ్యాక్సీ క్యాబ్, ట్యాక్సీ, టిప్పర్, లారీ డ్రైవర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమా వర్తింపజేయడం గొప్ప విషయం. ఆటో, ట్యాక్సీ, లారీ కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే వారికి రూ.3 లక్షల వరకు రుణం ఇప్పిస్తామని చెప్పడం సంతోషకరం.

– బొండాడ లింగరాజు, ఆటో డ్రైవర్, కంచిలి

వ్యవసాయ రంగం బలోపేతం శుభదాయకం



రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టో రూపొందించడం శుభదాయకం. చెప్పింది తప్పకుండా చేసే జగనన్న లాంటి ప్రజానేత రెండోసారి ముఖ్యమంత్రి కావాలి. రైతు భరోసా ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రతీ ఏడాది రూ.16 వేలు చొప్పున ఇస్తామని హామీ ఇవ్వడం గొప్ప విషయం. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పి, గ్రామస్థాయిలోనే అన్ని రకాల సేవలను తెచ్చిన వ్యక్తి జగనన్న. రాబోయే రోజుల్లో మరింత మంచి చేసేవిధంగా మ్యానిఫెస్టో ప్రకటించారు.

– పిట్ట సూర్యనారాయణ, కత్తివరం, కంచిలి మండలం

సున్నా వడ్డీతో ప్రయోజనం



వైఎస్సార్‌సీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలో మహిళలకు రూ.3 లక్షల వరకు సున్నా వడ్డీ ప్రకటించడంతో ప్రయోజనం జరుగుతుంది. ఇప్పటివరకు మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మరోసారి తాను మహిళా పక్షపాతి అని నిరూపించుకున్నారు. ఇది మహిళలకు ఎంతో భరోసా ఇచ్చే విషయం.

– జల్లు సుజాత, పెద్ద జల్లుపుట్టుగ, కవిటి మండలం

మ్యానిఫెస్టోపై ప్రజల్లో సంతోషం



కుంటికోటలో స్వాగతం పలుకుతున్న మహిళలు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- మందస మండలం ఎన్నికల ప్రచారం

కాశీబుగ్గ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రకటించిన మ్యానిఫెస్టోపై రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలంలోని వీరగునమ్మపురం, కుంటికోట, కమలాపురం, అచ్యుతాపురం, వాసుదేవపురం, పిడి మందస, మధ్య, దేవుపురం, మహాదేవుపురం, నరసింగిపురం, చత్రపురం, కుంబుగాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. అమ్మఒడి పెంపు, రైతు భరోసా పెంపుతో పాటు అన్ని పథకాలు కొనసాగిస్తున్నట్లు చేసిన ప్రకటనతో ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. ప్రతిపక్ష కూటమి ఎన్ని పథకాలు ప్రకటించినా ప్రజలు విశ్వసించరని పేర్కొన్నారు. కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, మండల అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేశాం



ఇచ్ఛాపురం: లాలాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న పిరియా విజయ తదితరులు

ఇచ్ఛాపురం: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేసి, ఇప్పుడు ఓటు అడగడానికి వస్తున్నామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. పట్టణంలోని 16వ వార్డు లాలాపేటలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లీ, వార్డు కౌన్సిలర్లు ఎస్.ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్, నీలాపు లక్ష్మి, సీహెచ్ జగన్నాయకులు, పార్టీ నేతలు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి, గాంధీ, చాట్ల తులసీదాస్, నీలాపు ఢిల్లీ, చాట్ల తిరుపతి, టెంక లోకేష్, కాళ్ల సత్యం, దేవ, మదన్, బొండాడ మహేష్, సల్లా దేవరాజు, నారాయణ, కిరణ్ బెహర పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: సంక్షేమానికి మారుపేరుగా నిలుస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిరియా విజయ అన్నారు. మండలంలోని ముచ్చింద్ర పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్‌లు సాడి గురుమూర్తి, నీలాపు సారధిరెడ్డి, పిట్ట శశిరేఖ, చినపాన భోగయ్య, ఆశి పురుషోత్తమరెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, పిట్ట మామయ్య, కౌన్సిలర్ బచ్చు జగన్, లోపింటి దీనబంధురెడ్డి, కాళ్ల నారాయణ, బోరభద్ర పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 29 నుంచి డిగ్రీ 2, 4 సెమిస్టర్ పరీక్షలు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ 2, 4 సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నిర్వహించనున్నట్లు ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ చెప్పారు. వర్సిటీలో శనివారం వివరాలు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రెండో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి మే 16 వరకు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నారు. రెగ్యులర్‌గా 9129, సప్లిమెంటరీలో 8320 మంది హాజరు కానున్నారు. 4వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలు నుంచి సాయంత్రం ఐదు గంటలు వరకు పరీక్షలు ఉంటాయి. రెగ్యులర్ విద్యార్థులు 7100 మంది, సప్లిమెంటరీ విద్యార్థులు 8151 మంది హాజరు కానున్నారు. 62 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 12, 13, 14 తేదీల్లో సెలవులు ఉంటాయని పేర్కొన్నారు.

మద్యం షాపు సిబ్బంది అడ్డదారులు

- మద్యం అక్రమ రవాణా చేస్తూ ఇద్దరి అరెస్టు
- 100 మద్యం బాటిళ్లు, ద్విచక్ర వాహనం సీజ్



అరెస్టైనవారిని చూపిస్తున్న ఎస్ఈబీ అధికారులు

కంచిలి: ప్రభుత్వ మద్యం దుకాణంలో నియమితమైన సిబ్బంది అడ్డదారులు తొక్కిన సంఘటన బయటపడింది. వీరిని ఎస్ఈబీ అధికారులు అత్యంత చాకచక్యంగా పట్టుకొని శభాష్ అనిపించుకున్నారు. మండలంలోని కత్తివరం గ్రామ జంక్షన్ వద్ద సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా దుడ్డి మధుబాబు, బీన ప్రేమ్‌కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఒక బ్యాగులో 100 మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. దీంతో వారిని విచారించగా ఆ మద్యంను అంపురం ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు తేలింది. పైగా వారిద్దరూ అదే దుకాణంలో సూపర్వైజర్, సేల్స్‌మ్యాన్లుగా పనిచేస్తున్నారని తెలిసిందే. వారిద్దరినీ రిమాండ్‌కు తరలించడం జరిగిందని సీఐ జైభీమ తెలియజేశారు. వారు మద్యం అక్రమ రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా మద్యం, నాటుసారా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది మోహనరావు, కాంతారావు, అప్పలరాజు, భాను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల పోరాటాలను బలోపేతం చేయండి'

పలాస: కార్మికుల పోరాటాలను బలోపేతం చేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పలాస మండలం బొడ్డపాడు జిల్లా అమరవీరుల స్థూపం వద్ద మేడే కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం గత పదేళ్లగా కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తోందని, వాటిని ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ బొగ్గు గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, పోర్టులను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేస్తోందన్నారు. ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను అడవి నుంచి గెంటివేయడానికి ఆపరేషన్ కగార్ పేరుతో మానవ హననానికి పూనుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన, జిల్లా అధ్యక్షుడు దేవాడ నారాయణ మూర్తి, కారి పురుషోత్తం, దాసరి శ్రీరాములు, తామాడ త్రిలోచనరావు, బొడ్డు సింహాద్రి, మద్దిల ధర్మారావు, తామాడ రామారావు పాల్గొన్నారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి



పాలవలసలో పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ కార్యకర్తలను కోరారు. మండలంలోని పాలవలస గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీతోనే ప్రజలకు సంక్షేమం అందుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దుమ్ము ఢిల్లీరావు, మర్ల శంకరరావు, కోట్నీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని జెడ్పీటీసీ తడక యశోద ఓటర్లను కోరారు. పలాసపురం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పలాసపురంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ తడక యశోద

'ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి గెలిపిద్దాం'



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కంచిలి: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు పిలుపునిచ్చారు. మండలంలోని ఎస్.ఆర్.సి.పురం, పురుషోత్తపురం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఎస్.ఆర్.సి.పురం గ్రామం, మెయిన్‌రోడ్డు, కాలనీ, పురుషోత్తపురం, బురదపాడు, ఆర్.గెద్దలపాడు, యు.గెద్దలపాడు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్‌లు డొక్కరి తులసి బలరాం, పైల తులసి మోహనరావు, వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి ఏఎంసీ మాజీ అధ్యక్షుడు కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

లొద్దపుట్టిలో విజయ పల్లెనిద్ర



స్థానికులతో కలిసి భోజనం చేస్తున్న పిరియా విజయ



లొద్దపుట్టిలో పల్లె నిద్ర చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ శనివారం రాత్రి లొద్దపుట్టి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెను సాదరంగా ఆహ్వానించి హారతులు పట్టారు. జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎంతో అభివృద్ధి చేసిన తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, మరలా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని అభ్యర్థించారు. స్థానిక మహిళలతో కలిసి భోజనం చేసిన ఆమె అదే గ్రామంలో పల్లె నిద్ర చేశారు.

ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, ఎంపీటీసీలు పిట్ట హేమలత, ఆశి మంధాకిని, సర్పంచ్ ఆశి సులోచనా రెడ్డి, తిప్పన నాగరాజురెడ్డి, ఆశి దాలయ్యరెడ్డి, బతకల మోహన్‌దాస్, పటాన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.